క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


ఉస్మాన్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం చీర్లవంచలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎండీ ఉస్మాన్ ఈనెల 7న భువనగిరి జిల్లా మాదాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరి స్వర్ణలత తెలిపారు. విద్యార్థిని వ్యాయామ ఉపాధ్యాయులు నాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు సయ్యద్ జుబేర్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమస్యలపై ముద్రించిన స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు కనీసం స్కాలర్‌షిప్‌లను కూడా ఇవ్వడం లేదన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థల్లో కమిటీలు వేస్తామన్నారు. నాయకులు శ్రీకాంత్, సతీశ్, కార్తీక్, వెంకటేష్, సైతేజా, అఖిల్ పాల్గొన్నారు.

ఇంకుడుగుంత శుభ్రం

సాక్షి స్పందన

ముస్తాబాద్: పట్టణంలో మురుగుకాలువకు దూరంగా వృథాగా ఉన్న ఇంకుడుగుంతను పంచాయతీ అధికారులు శుభ్రం చేయించారు. సోమవారం ‘సాక్షి’లో ‘లక్ష్యం కోసం నిర్మించి నిర్లక్ష్యంగా వదిలేసి’ అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి ఎంపీడీవో బీర్ల బీరయ్య స్పందించారు. పంచాయతీ సిబ్బందితో ఇంకుడుగుంతకు మురుగుకాలువ కనెక్షన్ ఇచ్చేలా మరమ్మతు పనులు చేయించారు. మానేరు కెనాల్‌లో మురుగునీరు పారకుండా మరమ్మతు చేయించారు.


ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం


వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడఅర్బన్: నెలరోజులు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ సంతోష్‌బాబు అన్నారు. వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. బీజేపీ నాయకులు పిన్నింటి హన్మండ్లు, మనోజ్, రేగుల రాజు కుమార్, నామాల శేఖర్, బిల్లా కృష్ణ, రేగుల శ్రీకాంత్, లక్ష్మీరాజం, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని బీజేపీ నాయకులు రైతులతో కలిసి చిప్పలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

ప్రజావాణిలో..


వినతిపత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

చందుర్తి: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టాలని మండల మాజీ ప్రజాప్రతినిధులు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి నెలరోజులు గడుస్తున్నా కొనుగోళ్లు ప్రారంభించలేదన్నారు. మాజీ ఎంపీపీ, మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు దప్పుల అశోక్, తాజా మాజీ సర్పంచుల ఫోరం కన్వీనర్ ఆయిల్నేని కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కాలె నారాయణరెడ్డికి వినతిపత్రం అందించారు. ఇక్కడ ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పర్శరామ్, మెరుపుల గంగాధర్, కల్యాణం అనీల్, బ్రహ్మ ప్రసాద్, గంగయ్య. ప్రదీప్, కిరణ్‌కుమార్, సాయికుమార్ ఉన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలుగ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు చేయాలని బీజేపీ మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ తహసీల్దార్ ఎంఏ ఫారూఖ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి నెలరోజులు కావస్తున్నా ఇంకా కొనుగోళ్లు చేయడం లేదన్నారు. మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ‘కార్తీక’ సందడి





సిరిసిల్లటౌన్: కార్తీకమాసం సందర్భంగా పట్టణ ప్రజలు ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కార్తీక మొదటి సోమవారం రోజున హరి,హర ఆలయాల్లో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలో శివనగర్ శ్రీ రాజరాజేశ్వర దేవాలయం, మున్సిపల్ సమీపంలోని విశ్వనాథ ఆలయం, పాత బజార్‌లోని పురాతన శివాలయాల్లో మహిళలు పెద్దసంఖ్యలో దీపారాధనలు నిర్వహించారు.

దళారులకు ధాన్యం విక్రయించొద్దు


సిరిసిల్ల అర్బన్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల అర్బన్: రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజి రెడ్డి, ఒగ్గు రాజేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

చందుర్తి: కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ కోరారు. మండలంలోని రామన్నపేటలో సింగిల్‌విండో పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యాన్ని తేమశాతం లేకుండా తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు గుడిసె రమేశ్, బొడ్డు మణెమ్మ, మెంగని రవి, నాయకులు భీంరాజు కనుకరాజు, దేవస్వామి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. మాజీ సర్పంచ్ తన్నీరు గౌతంరావు రైతుల ధాన్యాన్ని తూకం వేసి కొనుగోళ్లు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు అన్ని వసతులు కల్పించామని కార్యదర్శి హరినాథ్ తెలిపారు. నాయకులు తలారి నర్సింలు, అనమేని రాజు, రేపాక బాల్‌నర్స్, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం


ముస్తాబాద్ : మాట్లాడుతున్న యెల్ల బాల్‌రెడ్డి

ముస్తాబాద్: ధాన్యం కొనుగోళ్లపై రైతులు, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. అకాలవర్షాలతో వరికోతలు ఈసారి ముందుగానే రావడంతో కొనుగోళ్లు కొంత ఆలస్యమయ్యాయన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకే బీఆర్ఎస్ నాయకులు కొనుగోళ్లపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సింగిల్‌విండో చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, గజ్జెల రాజు, రాజిరెడ్డి, గుండెల్లి శ్రీను, కొండల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నరేశ్, భాను, ప్రశాంత్, సత్యం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కొనుగోళ్లు జరగడం లేదంటూ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఐకేపీ, సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు లింగాల భూపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, డైరెక్టర్లు పొన్నాల పరుశురాం, అరెపల్లి బాలు, మాజీ ఎంపీటీసీ భైరినేని రాము, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మండల నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్, జలందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఎల్లారెడ్డిపేట: పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి కోరారు. మండలంలోని సర్పంచ్‌లను రాత్రిపూట అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసిన సర్పంచులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సర్సారెడ్డి, నాయకులు నర్సింలు, సుధాకర్‌రావు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

శుభకార్యాలకు హాజరు



ఎల్లారెడ్డిపేట: మండలంలో సోమవారం జరిగిన పలు శుభకార్యాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. మైనార్టీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ ఇంటికి వెళ్లి ఆది తేనీటి విందులో పాల్గొన్నారు. అలాగే కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్‌రెడ్డి, పలువురు నాయకులు శ్రీనివాస్‌రెడ్డి గృహప్రవేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

గంజాయి అనుమానితులకు పరీక్షలు


కిట్లు చూపుతున్న ఎస్సై

ముస్తాబాద్: గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటుపడితే చర్యలు తప్పవని ఎస్సై చిందం గణేశ్ అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఎస్సై మాట్లాడారు. ఎస్పీ అఖిల్ మహాజన్ గంజాయి, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కిట్లు అందించారన్నారు. దీంతో గంజాయి, మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచవచ్చన్నారు.

టీజీఈఆర్సీ చైర్మన్‌కు సన్మానం



ఎల్లారెడ్డిపేట: టీజీఈఆర్సీ చైర్మన్‌గా దేవరాజు నాగార్జున్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ప్రతినిధి ద్యావ దేవయ్య ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ సెస్ నష్టంలో ఉందని, ఆదుకోవాలని కోరారు. భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు స్వామి, ప్రకాశ్, గణేశ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● వేద విజ్ఞానం భారతీయులకు వరం

సిరిసిల్లకల్చరల్: ఉపనిషత్తులు, వేదాల ద్వారా ప్రసరించిన జ్ఞానం భారతీయులకు వరమని చిన్మయ మిషన్ ఆచార్యులు బ్రహ్మచారి శ్రీఅక్షయ చైతన్య ప్రబోధించారు. స్థానిక శాంతినగర్ హనుమాన్ ఆలయంలో చిన్మయ మిషన్ సారథ్యంలో శ్రీమద్భాగవత జ్ఞానయజ్ఞ సప్తాహం ఆదివారం నుంచి కొనసాగుతోంది. సోమవారం ఉదయం ఈశావ్యాసోపనిషత్, భాగవతంలోని దశమస్కంధంపై ప్రవచనాలు వినిపించారు. చిన్మయ మిషన్ అధ్యక్షుడు సజ్జనం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ లకావత్ మోతిలాల్, నల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలి

బోయినపల్లి: మధ్యమానేరు బ్యాక్ వాటర్‌లో మండలంలోని వరదవెల్లి గుట్టపై స్వయం భూగా వెలసిన దత్తాత్రేయ స్వామి ఆలయ అభివృద్ధికి, ఉత్సవాల నిర్వహణకు నిధులు మంజూరుచేయాలని గ్రామ భక్తులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆలయ పరిసరాల్లో బ్యాక్ వాటర్ ఉన్నందున వాహనాల పార్కింగ్ కోసం మట్టి పోసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. ఉత్సవాలకు పలు గ్రామాల నుంచి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం మట్టి పోసి స్థలాన్ని చదును చేయాలన్నారు.

● డ్రైనేజీ నిర్మించాలి

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి ఎల్లమ్మ తల్లి ఆలయానికి వెళ్లే దారిలో సీసీరోడ్డు ఉన్నా మురుగు కాలువలు నిర్మించకపోవడంతో రోడ్డుపైనే మురుగు నీరు నిలుస్తూ భక్తులు ఇబ్బందులు పడుతున్నారని సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. వెంటనే మురుగు కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామస్తులు లింగం, కిష్టారెడ్డి, రాజేశ్, అబ్బాస్, రఘు, శ్రీను ఉన్నారు.

● గీత కార్మికులు సంయమనం పాటించాలి

ముస్తాబాద్: గీత కార్మికులు ఐక్యతతో ఉంటూ సంయమనం పాటించి ఉపాధి పొందాలని ఎక్సైజ్ సీఐ మిట్టపల్లి శ్రీనివాస్ అన్నారు. పోతుగల్‌లో గీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. నెలరోజులుగా గీత కార్మికుల మధ్య విభేదాలతో నూతన కల్లు విధానం అమలుకాకపోవడం సరికాదన్నారు. కొందరు గీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు.అనంతరం కొందరు గీత కార్మికులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

● మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎల్లారెడ్డిపేట: ప్రతిఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వనజ అన్నారు. సోమవారం పోలీసులు, జాతీయ సేవా సంస్థ, ప్రహారి క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే విలువలు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టెబుల్ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యుడు దుంపెన రమేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పర్శరాములు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

● చికిత్స పొందుతూ యువకుడి మృతి

తంగళ్లపల్లి: మండలంలోని నర్సింహులపల్లెకు చెందిన వేల్పుల సంజీవ్ (25) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. గతనెల 25న రోడ్డు ప్రమాదంలో సంజీవ్(25), రమేశ్ తీవ్రగాయాలపాలయ్యారు. అదేరోజు అటుగా వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ తన కాన్వాయ్ ఆపి క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. సంజీవ్ చికిత్సపొందుతూ మృతిచెందగా రమేశ్ కోమాలో ఉన్నాడు. మృతుడికి తల్లిదండ్రులు దుర్గయ్య – లక్ష్మీ, అక్క కవిత, సోదరుడు శరత్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

● నేడు కేంద్ర మంత్రి పర్యటన

రుద్రంగి: కేంద్రం మంత్రి, బండి సంజయ్‌కుమార్ మంగళవారం రుద్రంగిలో పర్యటించనున్నట్లు బీజేపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు రుద్రంగి బస్టాండ్ ఆవరణలో వెజిటబుల్ మార్కెట్, పబ్లిక్ టాయిలెట్స్‌కు భూమిపూజ, రుద్రంగి శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారిని దర్శించుకొని మండలకేంద్రంలోని బతుకమ్మ కుంట రోడ్డులో ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించనునున్నట్లు పేర్కొన్నారు.

● బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

ఇల్లంతకుంట: మండలంలోని పెద్ద లింగాపూర్ పెట్రోల్ బంక్ సమీపంలో బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలయ్యాయి. చిక్కుడువానిపల్లి గ్రామానికి చెందిన బోయిని నర్సయ్య (45) ద్విచక్రవాహంపై వెళ్తుండగా పెట్రోల్ బంక్ సమీపంలో బైక్ అదుపుతప్పి పడిపోయాడు. స్థానికులు చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.

● బీఆర్ఎస్, బీజేపీలు ధర్నా చేయడం నీచం

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్, బీజేపీలు కలిసి ధర్నా చేయడం నీచమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని ఎర్రీ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్, బీజేపీలు ఏనాడు రైతుల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. గతంలో వర్షాలకు వరి ధాన్యం మొలకెత్తితే రైతుల పక్షాన పోరాడింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. నాయకులు షేక్ గౌస్, లింగంగౌడ్, గిరిధర్ రెడ్డి, వంగ మల్లారెడ్డి ,గంగయ్య, గుండాడి రాంరెడ్డి, మెండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● మార్చురీలో గుర్తు తెలియని మృతదేహం

సిరిసిల్లటౌన్: జిల్లాసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం చర్చనీయాంశమైంది. ఆస్పత్రి మార్చురీ ముందు మృతదేహం ఉండటంతో స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. చామనచాయ రంగు, తెలుపు, నలుపు రంగుపై తెల్లని చారలుగల లోయర్, బ్లూషర్ట్ ధరించి ఉండగా మృతదేహాన్ని మార్చురీలో ఉంచారు. ఆచూకీ తెలిసినవారు 87126 56366 నంబరులో సంప్రదించవచ్చని సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ తెలిపారు


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాగట్లపల్లిలో అంగన్‌వాడీ భవనం నిర్మాణం అసంపూర్తిగా మారింది. గతంలో పునాదులు, పిల్లర్ల వరకు పూర్తిచేసిన కాంట్రాక్టర్ పనులకు బిల్లులు రాకపోవడంతో వదిలేశాడు. దీంతో చిన్నారులు ఇరుకు గదుల్లో విద్యనభ్యసిస్తూ ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవన నిర్మాణం పూర్తిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సత్తయ్య, ఎంపీడీవో, ఎల్లారెడ్డిపేట ఫోన్ నంబర్: 9989773073

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


కోనరావుపేటలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు


తంగళ్లపల్లి: ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

కోనరావుపేట: ఇటీవల జిల్లాలో జీవో 25 మార్గదర్శకాలను విస్మరిస్తూ ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన పొరపాట్లను సవరించాలని ఉపాధ్యాయ ఐక్యవేదిక సమన్వయకర్త బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ అన్నారు. భోజన విరామ సమయంలో మండలంలోని వివిధ పాఠశాలలు సందర్శించి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మండల వనరుల కేంద్రం ముందు ఉపాధ్యాయ బృందంతో నిరసన తెలిపి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. మండల సమన్వయకర్తలు, మదన్ లాల్, విక్కుర్తి హనుమాండ్లు గౌడ్, రహీం, మాధవి, కవిత, అనూష, సంగీత భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: ఉపాధ్యాయుల సర్దుబాటును వెంటనే సవరించాలని వేములవాడలోని ఎమ్మార్సీ భవనం వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. అనంతరం వేములవాడ మండల ఎంఈవో బన్నాజీ, కిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయ ఐక్య వేదిక జిల్లా కో కన్వీనర్ విక్కుర్తి లక్ష్మీనారాయణ, విక్కుర్తి అంజయ్య, తదితరులున్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల ఐక్యవేదిక తరఫున ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల వనరుల కేంద్రం ఎదుట నిరసన తెలిపారు.

సిరిసిల్ల అర్బన్: విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించాలని ఉపాధ్యాయుల జేఏసీ కన్వీనర్ ఎల్. మోతిలాల్ అన్నారు. పట్టణంలో ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి ఎంఈవో దూస రఘుపతికి వినతిపత్రం అందించారు.

చందుర్తి: ఉపాధ్యాయుల సర్దుబాటులో ఉన్న లోపాలను వెంటనే సవరించాలని కోరుతూ ఉపాధ్యాయ మండల ఐక్య వేదిక నాయకులు ఎడ్ల కిషన్, వంత తిరుపతి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

తంగళ్లపల్లి: మండల ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మండలవనరుల కేంద్రం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంఈవో రాజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

రుద్రంగి: ఉపాధ్యాయ ఐక్యవేదిక పిలుపుమేరకు సోమవారం ఉపాధ్యాయులు పాఠశాల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రుద్రంగి మండల విద్యాధికారి రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు.

ఇల్లంతకుంట : మండల వనరుల కేంద్రం ముందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. వల్లంపట్ల, ఓబులాపురం, గాలిపెల్లి, ప్రభుత్వ పాఠశాలల ముందు భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. మండల విద్యాధికారికి వినతిపత్రం అందించారు.


వీర్నపల్లి: ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన అవకతవకలను నిరసిస్తూ మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లతో సోమవారం నిరసన తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేయండి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట: మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలరోజులు గడుస్తున్నా ఇంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో ధాన్యాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ తుంగలో తొక్కిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యమవుతున్నందున రైతులు తక్కువ ధరకే దళారులకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు రైతుభరోసా ఇవ్వలేదన్నారు. వెంటనే రైస్‌మిల్లర్లతో చర్చలు జరిపి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు సాదుల్, ఎంద్రచందన్, కూనబోయిన రఘు, శంకర్, ఎండీ సలీం, రైతులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు


వీర్నపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

చందుర్తి/ తంగళ్లపల్లి/ముస్తాబాద్/గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/వీర్నపల్లి: పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ.. చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచులను ఆయా మండలాల్లో పోలీసులు సోమవారం వారిని ముందస్తు అరెస్ట్‌చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేసిన పనులకు సంబంధించి బిల్లుల కోసం చలో హైదరాబాద్‌కు శాంతియుతంగా వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమన్నారు.

● క్రీడాదుస్తులు పంపిణీ

ఇల్లంతకుంట: పెద్ద లింగాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు షూస్ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాలకోట రెడ్డి, ఝాన్సీ, మండల విద్యాధికారి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.